సూర్య దినపత్రిక
సూర్య
శుక్రవారం 23 ఫిబ్రవరి 2024
పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

## వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలిసిన

# నెల్లూరు జిల్లా టీడీపీ నేతలు





## తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన నాయకులు

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన శ్రీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిగారికి సంఘీభావం తెలియజేసేందుకు నెల్లూరు జిల్లా టీడీపీ ముఖ్య నేతలు తరలివచ్చారు. పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ నేతృత్వంలో మాజీ మంత్రులు పొంగూరు నారాయణ, సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, తాళ్లపాక రమేష్ రెడ్డి, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, గూడూరు ఇన్చార్జి పాశం సునీల్ కుమార్, కందుకూరు ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, కోవూరు ఇన్‌ఛార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి, వెంకటగిరి మాజీ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ, మహిళా నాయకురాలు తాళ్లపాక అనురాధ, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, కావలి నాయకులు మాలేపాటి సుబ్బానాయుడు, కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి, చేజర్ల వెంకటేశ్వరరెడ్డి, ఇతర ముఖ్య నాయకులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిగారి ఇంటికి చేరుకుని మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం ఆయన తో భేటీ అయ్యి వివిధ అంశాలపై చర్చించారు. అనంతరం పార్టీ జిల్లా అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ... వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిగారు రాజకీయాలకు అతీతంగా ప్రజా సేవ చేసేవారన్నారు. గత నాలుగేళ్లలో ఎలాంటి వ్యక్తిగత విమర్శలు చేయకుండా హుందా రాజకీయాలు చేశారన్నారు. ఇలాంటి మంచి వ్యక్తిని తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించడానికి మేమంతా తరలివచ్చామన్నారు. ఆయనకు తెలుగుదేశం పార్టీలో ఉన్నత స్థానం దక్కుతుందన్నారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డిగారు మాట్లాడుతూ..

మిగతా 2లో

## టెన్త్, ఇంటర్ పరీక్షల నిర్వహణ కు పటిష్ట ఏర్పాట్లు

### - జిల్లా కలెక్టర్ హరినారాయణన్



**నెల్లూరు, కలెక్టరేట్ ( మేజర్ న్యూస్)**దజిల్లాలో 10వ తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలను పటిష్ఠం గా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎం హరి నారాయణన్ వీడియో కాన్ఫరెన్స్ లో ఉన్నతాధి అధికారులకు వివరించారు.

గురువారం విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ, విద్యా శాఖా ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్, విద్యాశాఖ కమిషనర్ సురేష్ కుమార్, ఇంటర్మీడియట్ విద్య కమీషనర్ సెక్రటేరియట్ నుండి 10 వ తరగతి, ఇంటర్ పబ్లిక్ పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించగా నెల్లూరు కలెక్టరేట్ నుండి కలెక్టర్ హరి నారాయణన్ పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణ పై సంభందిత అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించి, ఆదేశాలు ఇచ్చామని వివరించారు. జిల్లా లో 81 కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు

మిగతా 2లో

# కొండెక్కిన.. కార్పొరేటర్లు..!!

**- జంపింగ్ జిలానీలకు భలే డిమాండ్**

**- కౌన్సిల్ లో బలం పుంజుకోపోతున్న టిడిపి**

**- వేమిరెడ్డి రాజీనామాతో.. వైకాపాలో గందరగోళం**



**నెల్లూరు, మేజర్ న్యూస్** ఎన్నికల సమీపిస్తున్న వేళ జిల్లా రాజకీయాలు వేడెక్కాయి. రాజ్యసభ సభ్యులు, వైకాపా జిల్లా అధ్యక్షుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి రాజీనామాతో అధికార పార్టీలో అలజడి రేగింది. దీంతో వైకాపా శ్రేణులు డీలపడ్డారు. ఇక టిడిపిలో జోష్ పెరిగింది. నిన్న మొన్నటి వరకు నిరుత్సాహంతో ఉన్న తెలుగు తమ్ముళ్లు బలమైన నేత రావడంతో ఉత్సాహంతో ఉరకలు వేస్తున్నారు. టిడిపి ఎంపీ అభ్యర్థి పై మల్ల గులాలు పడుతున్న ఆ పార్టీ నేతలు ఊపిరి పీల్చుకున్నారు. వేమిరెడ్డిని ప్రసన్నం చేసుకునేందుకు జిల్లా నలుమూలల నుండి నాయకులు ,కార్యకర్తలు ప్రభాకర్ రెడ్డి ఇంటికి క్యూ కడుతున్నారు.

**- కొండెక్కిన "కార్పొరేటర్లు"..!!**

గత నగర పాలక సంస్థ ఎన్నికల్లో వైకాపా క్లీన్ స్వీప్ చేసిన విషయం తెలిసిందే. కార్పొరేషన్ పరిధిలోని 54 డివిజన్ లలో ఒక్క కార్పొరేటర్ ను కూడా టిడిపి గెలిపించుకోలేకపోయింది. అయితే తాజాగా మారుతున్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో అధికార పార్టీ కార్పొరేటర్లకు భలే డిమాండ్ పెరిగింది. గత కొద్ది రోజులుగా నగరంలో ఆపరేషన్ ఆకర్ష జరుగుతోంది. ఇప్పటికే నెల్లూరు సిటీ, రూరల్ కలిపి 15 మంది కార్పొరేటర్ల పైగా టిడిపి నేతలకు టచ్ లో ఉన్నట్లు సమాచారం. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి టిడిపిలో చేరేనాటికి ఈ సంఖ్య మరింతగా పెరగవచ్చని తెలుస్తోంది.

**- ఇక కౌన్సిల్లో .. రగడ రగడే**

ఇప్పటివరకు కార్పొరేషన్ కౌన్సిల్లో అందరూ అధికార పార్టీ కార్పొరేటర్లే .. ఇక నుండి జరగబోయే కౌన్సిల్లో టిడిపి మద్దతు కార్పొరేటర్లు వైకాపా పై ఎదురు దాడికి దిగే అవకాశాలు ఉన్నాయి. ఒకరిపై ఒకరు విమర్శల చేసుకునే అవకాశం ఉంది. గత టిడిపి పాలనలో జరిగిన కౌన్సిల్ సమావేశాలను

మిగతా 2లో

# విద్యార్థుల జీవితాలతో చెలగాటం వద్దు






**- మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే ఉపసంహరించుకోవాలి**

**- పిసిసి చీఫ్ వైయస్ షర్మిల అరెస్ట్ శోచనీయం**

**- చలో సెక్రటేరియట్ లో ఉద్రిక్తత**

**- నేతల అరెస్టుపై కాంగ్రెస్ నేత అనిల్ కుమార్ రెడ్డి ఆగ్రహం**

**నెల్లూరు, మేజర్ న్యూస్** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతోందని కాంగ్రెస్ పార్టీ నేత సోము అనిల్ కుమార్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల పిలుపుమేరకు మెగా డిఎస్సి ని నిరసిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ విజయవాడ సెక్రటేరియట్ ముట్టడి కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి ప్రభుత్వ తీరును దుయ్యబట్టారు. మెగా డీఎస్సీ పేరుతో రాష్ట్రంలోని నిరుద్యోగులను మోసం చేయడం దారుణమన్నారు. దగా డిఎస్సి నోటిఫికేషన్ పేరుతో నిరుద్యోగులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దగా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని, దీనికి కాంగ్రెస్ శ్రేణుల హౌస్ అరెస్టులే నిదర్శనం

మిగతా 2లో

# టెన్త్, ఇంటర్ పరీక్షల నిర్వహణ కు పటిష్ట ఏర్పాటు

నిర్వహిస్తున్నా మన్నారు. ఇంటర్మీడియట్ లో 52,076 మంది పరీక్షలు రాయవలసి వుందని ,4 ఫ్లయింగ్ స్క్వాడ్ లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. జిల్లావ్యాప్తంగా 176 పరీక్షా కేంద్రాల్లో జరగనున్న 10వ తరగతి పరీక్షలకు మొత్తం 32834 మంది విద్యార్థులు హాజరుకానున్నారని కలెక్టర్ వివరించారు. జిల్లా వ్యాప్తంగా 10 ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పరీక్షల సమయంలో విద్యుత్ సరఫరా కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ రెండు పబ్లిక్ పరీక్షలకు సంబంధించి పరీక్షా కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా ప్రణాళికాబద్ధంగా పూర్తి చేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. పరీక్షా కేంద్రాలలో వసతులు పరిశీలించ డానికి మున్సిపాలిటీలు, మండల కేంద్రాల్లో సమన్వయ కమిటీలను ఏర్పాటు చేశామని , అన్ని పరీక్షా కేంద్రాల్లోవిద్యుత్ , త్రాగునీరు, ఫర్నీచర్ ఉన్నాయో లేవో సర్టిఫికేట్లు వారు జారీ చేశారన్నారు. పోలీస్ శాఖ ద్వారా పరీక్ష కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లను చేయాలని, పరీక్షల సమయంలో 144 సెక్షన్ అమలు చేయనున్నా మన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఎక్కడా కూడా జిరాక్స్ కేంద్రాలు ఉండకుండా చర్యలు చేపట్టామన్నారు. పరీక్షా కేంద్రాలకు ఎటువంటి మొబైల్ ఫోన్లు, స్మార్ట్ వాచీలు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించకుండా ఆదేశాలు ఇచ్చామన్నారు పరీక్షా కేంద్రాల్లో గుర్తింపు పొందిన అధికారులు, సిబ్బంది మాత్రమే ఉండాలని, ఇతర వ్యక్తులు రాకుండా చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశాలు ఇచ్చామన్నారు.. వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అన్ని పరీక్షా కేంద్రాలలో వైద్య సిబ్బంది తో ప్రథమ చికిత్స కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పరీక్షల సమయంలో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు సౌకర్యవంతగా పరీక్షలకు ఒక గంట ముందు గానే వెళ్ళే విధంగా బస్సులను ఏర్పాటు చేయడానికి పరీక్షా కేంద్రాల జాబితా అందజేశా మన్నారు . . టెన్త్, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఎలాంటి ఇబ్బందులు రాకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసి పరీక్షలను విజయవంతంగా నిర్వహిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు.

**మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చర్యలు.**

పరీక్షలలో మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రతి ప్రశ్నా పత్రం మీద %ు=% కోడ్ ఉంటుందని, ఆ %ు=% కోడ్ లో విద్యార్థి హాల్ టికెట్ నెంబర్, సెంటర్, స్కూల్ పేరు ఉంటాయని, ఆ పేపర్ ఎవరి దగ్గర నుండి లీక్ అయింది , ఏ సెంటర్లో ,ఎవరి దగ్గరి నుండి లీక్ అయిందో తెలిసిపోతుందని అన్నారు. అందువల్ల ఎవరూ పేపర్ లీక్ చేయడం గాని, మాల్ ప్రాక్టీస్ కు పాల్పడవద్దని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో ఆర్ ఐ ఓ శ్రీనివాసులు, డీఈవో రామారావు , వొకేషనల్ విద్యా అధికారి వర ప్రసాద్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెంచలయ్య, డీఎస్పీ శ్రీనివాస రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్, ఆర్టీసీ డివీఎం చిరంజీవి, పోస్టల్ అధికారి రాజేష్ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ శర్మద, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులకు రుణాలు మంజూరు చేయడంలో బ్యాంకులు ముందు ఉండాలి.

## లీడ్ బ్యాంక్ మేనేజర్ సుభాష్.



**నాయుడుపేట, (మేజర్ న్యూస్):** అర్హులైన లబ్ధిదారులకు బ్యాంకులు సకాలంలో రుణాలు మంజూరు చేయాలని లీడ్ బ్యాంక్ మేనేజర్ సుభాష్ అన్నారు. గురువారం నాయుడుపేట మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో నాయుడుపేట, ఓజిలి, పెళ్లకూరు మండలాల పరిధిలోని బ్యాంకు సిబ్బంది, ఎల్ డి ఎమ్, మూడు మండలాల అధికారుల తో మండల స్థాయి బ్యాంకర్లతో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3 మండలాలు,నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని అన్ని బ్యాంకులు అర్హత ఉన్న విద్యార్థులకు ఉన్నత విద్య అభ్యసించటం కోసం విద్యారుణాలు,మైక్రో ఫుడ్ ప్రొడక్ట్స్ కొరకు రుణాలు,టిడ్కో ఇళ్లకు రుణాలు,జగనన్న తోడు రుణాలు, అగ్రికల్చర్ సెక్టార్ నందు వ్యవసాయ రుణాలు,స్టాండప్ ఇండియా, ముద్ర,సూక్ష్మ పరిశ్రమలకు రుణాలు సకాలంలో అందించాలని బ్యాంకు మేనేజర్లను కోరారు.

అలాగే స్వయంసహాయక సంఘాలకు అంతర్గత అప్పులు మంజూరుకు సహకరించాలని కోరారు.బ్యాంకు ఖాతాదారులందరికి భీమా పథకాలు,సుకన్య సమృద్ధి వంటి పొదుపు పథకాలపై అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమాలో లీడ్ బ్యాంకు మేనేజర్ సుభాష్,టిడ్కో జిల్లా కో ఆర్డినేటర్ భాస్కర్ రెడ్డి,మెప్మా బ్యాంకు లింకేజి డి పి యం బాబా,డి ఆర్ డి ఏ,డి పి యం సుబ్బారెడ్డి,మూడు మండలాల వెలుగు సిబ్బంది,మెప్మా సిబ్బంది, మూడు మండలాల వ్యవసాయ శాఖ సిబ్బంది, మూడు మండలాల బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# భాజపా అధ్యక్షులు సంపత్ రెడ్డికి ఆత్మీయ సన్మానం.

**ముత్తుకూరు ఫిబ్రవరి 22 (మేజర్ న్యూస్)** చిన్న వయసులోనే కీలకంగా ముత్తుకూరు మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా నియమితులైన వేళ్ళపాలెం సంపత్ రెడ్డికి ఆత్మీయ సన్మానం జరిగింది. గురువారం మండల కేంద్రంగా ఆ పార్టీ కార్యాలయాన్ని నూతనంగా ప్రారంభించారు. ప్రారంభోత్సవం అనంతరం బిజెపి నాయకత్వం అధ్యక్షులు వేళ్లపాలెం ను అభినందించింది. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్ రెడ్డి శాలువ కప్పి సన్మానం చేశారు. ఆయనతోపాటు పార్టీ నాయకులు సుబ్రహ్మణ్యం రెడ్డి, రవీంద్ర రెడ్డి, పార్టీ యువమోర్చా కార్యకర్తలు తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా అనేక అంశాలపై అధ్యక్షులతో పార్టీ చర్చించింది. సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించాలని నాయకులు సూచించారు. నీతి




నిజాయితీగా పార్టీ అభివృద్ధికి పని చేస్తానని అధ్యక్షులు వేళ్ళపాలెం అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పలు సమస్యల పరిష్కారం

# కోరుతూ మునిసిపల్ కమిషనర్ వికాస్ మర్మత్ ని కలిసిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి

**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు మునిసిపల్ కార్యాలయం లో కమిషనర్ వికాస్ మర్మత్ ని నెల్లూరు నగర నియోజకవర్గపరిశీలకులు,ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిసి,నగరానికి సంబంధించిన పలు సమస్యలపై చర్చించారు.నెల్లూరు నగరానికి సంబంధించి, అదనంగా కొంత మంది పారిశుధ్య కార్మికులను నియమించుకొని,ఎక్కడ ఇబ్బంది లేకుండా,శానిటైజేషన్ చక్కగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కమిషనర్ గారిని కోరగా,అందుకు సంబంధించి త్వరలో అదనపు సిబ్బందిని వినియోగించుకొని ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపారు.యం పి ఆదాల ప్రభాకర్ రెడ్డి గారి ఇంటికి ఎదురుగా సర్వేపల్లి కాలువపై నిర్మించిన బ్రిడ్జికు సంబంధించిన కొన్ని పనులు పెండింగ్లో ఉన్నందున ,ఆ పనులను పూర్తి చేసి.. ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరగా, ఆ పనులు త్వరగా పూర్తి చేయిస్తామని కమిషనర్ వికాస్ మర్మత్ తెలియజేశారు.

జి జి ఎం పి ద్వారా జరిగిన పనులకు సంబంధించి,బిల్లులు పెండింగ్లో ఉన్నందున. వాటిని క్లియర్ చేయాలని కోరగా, ఆ బిల్లు లన్నింటినీ పరిశీలించి క్లియర్ చేస్తామని తెలిపారు.స్వర్ణకారుల కు సంబంధించిన కాంప్లెక్స్ నిర్మాణ పనులు ప్రారంభించేందుకు పాత మున్సిపల్ ఆఫీస్ లో బిల్డింగ్ ను ఖాళీ చేసి క్లియర్ చేయాలని కోరగా అందుకు కమిషనర్ సానుకూలంగా స్పందించారు.స్వామి వివేకానంద, పొనకా కనకమ్మ ఇలా పలు విగ్రహాలను నగరంలో ఏర్పాటు చేసేందుకు ప్రజల నుంచి ఎక్కువగా అభ్యర్థనలు వస్తున్న కారణంగా, ఆయా విగ్రహాలు ఏర్పాటుకు సహకరించవలసిందిగా కమిషనర్ ని కోరారు.ఇలా అనేక సమస్యల పై చర్చించారు.

# కొండెక్కిన.. కార్పొరేటర్లు..!!

గుర్తుచేసే విధంగా ఉంటాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో టిడిపి వెంట నడిచేది ఎవరు.. వైకాపా లో నిలిచేది ఎవరు అన్నది ఆసక్తిగా మారింది. ధనమేరా అన్నిటికి మూలం.. అన్న సూక్తిని సింహపురి కార్పొరేటర్లు నిజం చేయబోతున్నట్లు తెలుస్తోంది. దీనిపై ఈ నెలాఖరులోగా ఒక క్లారిటీ వచ్చే అవకాశం ఉంది. మొత్తం మీద రానున్న ఎన్నికలు జిల్లాలో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో నన్న ఆసక్తి సర్వత్ర వ్యక్తమవుతోంది.

## విద్యార్థుల జీవితాలతో చెలగాటం వద్దు

అన్నారు. ప్రభుత్వం ఇంతవరకు జాబ్ క్యాలెండర్ ఎందుకు విడుదల చేయలేదని ఆయన ప్రశ్నించారు. గత నాలుగున్నర ఏళ్లుగా ప్రజలు అన్ని విధాలా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల పక్షాన నిలుస్తున్న పక్షాలను ఒక పథకం ప్రకారం అణచివేస్తున్నారని మండపడ్డారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలకు జగన్మోహన్ రెడ్డి తూట్లు పొడిచి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని విమర్శించారు. గతంలో ఇలాంటి పరిస్థితులు ఎప్పుడు తలెత్తలేదని అనిల్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ నిరుద్యోగులను ఆకట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం అడ్డదారులు తొక్కుతుందని, దీనిని ప్రజలు క్షుణ్ణంగా గమనిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి రానుందని ఆయన ఆశాభావం చేశారు. రాజన్న రాజ్యం కోసం వైయస్ షర్మిల నడుంబిగించి ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాటం ఆగదని ఆయన హెచ్చరించారు. పీసీసీ చీఫ్ వైయస్ షర్మిల అరెస్టు తో పాటు క్షేత్రస్థాయిలో నాయకులను హౌస్ అరెస్టు చేయడం శోచనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కలిసిన

## నెల్లూరు జిల్లా టీడీపీ నేతలు

సంపాదించిన సొమ్మును ప్రజా సేవకు వినియోగిస్తారని, రాజకీయాల నుంచి ప్రతిఫలం ఆశించని వ్యక్తి వేమిరెడ్డిగారు అని అన్నారు. ఆయన్ను మనస్ఫూర్తిగా పార్టీలోకి ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించారు. జిల్లాలో కొందరు ఎమ్మెల్యేలు అరాచకంగా మారారని వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ.. టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు గారి ఆదేశాల మేరకు ఉమ్మడి నెల్లూరు జిల్లా ముఖ్య నాయకులందరం కలిసి వీపీఆర్ గారిని ఆహ్వానించామన్నారు. దీనికి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిగారు సానుకూలంగా స్పందించారన్నారు. టీడీపీలో ఆయనకు సరైన గౌరవం దక్కుతుందని అన్నారు. అనంతరం బీద రవిచంద్ర మాట్లాడుతూ.. వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిగారు వైసీపీకి రాజీనామా చేసిన తరుణంలో మేమంతా ఆయనకు మద్దతు ఇచ్చేందుకు వచ్చామన్నారు. త్వరలోనే ఆయన టీడీపీలో చేరే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తామని అన్నారు. కార్యక్రమంలో టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేమిరెడ్డి ని కలిసిన పోలంరెడ్డి



**నెల్లూరు,మేజర్‌న్యూస్:** రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని వారి ఇంట్లో జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి వెళ్ళి కలిసి శాలువా కప్పి మర్యాద పూర్వకంగా కలిసి వచ్చిన కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి రాబోయే ఎన్నికల్లో కోవూరు నియోజకవర్గంలో మంచి మెజారిటీతో గెలవాలని దినేష్ రెడ్డిని ఆశీర్వదించిన వేమిరెడ్డి దంపతులు

## సెంట్రల్ బాంక్ డైరెక్టర్ కు ఘన సన్మానం



**వింజమూరు మేజర్ న్యూస్** నెల్లూరు జిల్లా సెంట్రల్ బ్యాంకు సర్వ సభ్య సమావేశం సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ మద్దూరు లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ని జిల్లా సెంట్రల్ బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి తోటి డైరెక్టర్లు మరియు బ్యాంకు అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమములో బాంక్ సిబ్బంది ఉన్నారు.

## కేజీబీవీ లో ఘనంగా సరస్వతి పూజ



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మమ్మ, ఆధ్వర్యంలో గురువారం సరస్వతి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్, బిఎస్ఆర్, వైద్యశాల, నిర్వాహకులు డాక్టర్. షకీలా, చేయూతతోకస్తూర్బా విద్యాలయంలో 10,వ తరగతి, ఇంటర్మీడియట్, చదువుతున్న బాలికలకు పబ్లిక్ పరీక్షలకు అవసరమైన సామాగ్రిని రెడ్ క్రాస్ చైర్మన్ ఎండి.సాదిక్ హుస్సేన్, ఎన్జీవో శ్రీహరి, ఆధ్వర్యంలో విద్యార్థునులకు పంపిణీ చేశారు.అలాగే కేజీబీవీ తల్లిదండ్రుల పాఠశాల చైర్మన్ ఎల్.దివ్య, విద్యార్థునిలకు అవసరమైన పరీక్ష సామాగ్రిని వితరణ చేశారు.ఈ సందర్భంగా కేజీబీవీ ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మమ్మ, మాట్లాడుతూ డాక్టర్ షకీలా,కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అలాగే గతంలో కూడా డాక్టర్ షకీలా, బాలికలకు అవసరమైన మైక్ సెట్, క్రీడా సామాగ్రిని అందజేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయినీలు, బోధనేతర సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## బీమా, పెయ్యి, దూడల పెంపకంపై అవగాహన..

## వెటర్నరీ డాక్టర్ సురేష్ బాబు..



**సంగం. (మేజర్ న్యూస్,)** పశువుల బీమా, పెయ్యి దూడల పెంపకంపై వెటర్నరీ డాక్టర్ సురేష్ బాబు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగాసంగం పశు వైద్య కేంద్రంలో వెటర్నరీ డాక్టర్ సురేష్ బాబు పశు విజ్ఞాన బడి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెటర్నరీ ఏడి డాక్టర్ జయ చంద్ర పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు.పశువుల భీమా,పెయ్యి దూడల పెంపకం పై వారికి అవగాహన కల్పించారు.పశువులకు సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమం లో సచివాలయం ఏ హెచ్ ఏ గణేష్,రైతులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వాన్ని గెలిపిస్తాం...మా మొదటి ఓటు జనసేన కే

**నెల్లూరు మేజర్ న్యూస్** అంటూ జనసేన పార్టీలో చేరిన యువత యువజన సైనికులు వర బన్నీ ఆధ్వర్యంలో దాదాపుగా 30 మంది విద్యార్థులు మా మొదటి ఓటు జనసేన కే అంటూ పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్ కార్యాలయంలో జనసేన పార్టీలో చేరారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు నెలలు కిందట మై ఫస్ట్ ఓట్ ఫర్ జనసేన అంటూ యువత లో అవేర్నెస్ చేసిన జనసైనికులు బన్నీ,వరా ఆధ్వర్యంలో ఈరోజు వందల మంది యువత జనసేన పార్టీలో చేరుతున్నారు ప్రతి ఒక్కరు కూడా తమ భవితను కాపాడగల నాయకుడు జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ అని నమ్మి పార్టీ చేరుతున్నారు గత నాలుగు సంవత్సరాలుగా ఎంతో నిరీక్షిస్తున్న జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేయకపోవడం కష్టపడి చదివిన యువత అంతా కూడా వాలంటరీ ఉద్యోగాలకే పరిమితం చేయడం మోహన్ రెడ్డి లక్ష్యం అని తెలుసుకున్నారు గవర్నమెంట్ ఉద్యోగాలు ఇవ్వకపోవడం గవర్నమెంట్ ఉద్యోగాల్లో ఉన్న వారిని ఇబ్బంది పెట్టడమే జగన్మోహన్ రెడ్డి లక్ష్యం ప్రభుత్వ ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ ప్రయోజనాల వారికి అందగదకుండా చేస్తుంది ఈ వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం20 సంవత్సరాల సర్వీసు తర్వాత ప్రావిడెంట్ ఫండ్ ఏదైతే ఉందో దానిలో 30% వరకు ఉంచి 70% వినియోగించుకోవడానికి వెసులుబాటు ఉంది ఆ ప్రయోజనం కూడా ప్రభుత్వ ఉద్యోగులు పొందకుండా చేస్తున్నారు పోలీస్ యంత్రాంగానికి ఎన్నికలకు లభించవలసిన ట్రావెలింగ్ అలవెన్స్ కూడా ఇచ్చే పరిస్థితి లేదు ఇక సరెండర్ లీవ్స్ సంగతి దేవుడికి ఎరుక కష్టపడి



పనిచేసిన ప్రభుత్వ ఉద్యోగాలకి జీతాలు పెరగడ లేకపోగా ఎప్పుడు జీతాలు వస్తాయో కూడా తెలియని పరిస్థితి.ప్రజలతో పాటు ప్రభుత్వ ఉద్యోగస్థులు ఈ ప్రభుత్వంతో విసిగిపోయి ఉన్నారు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అధ్యక్షులు పవన్ కళ్యాణ్ నిర్ణయం ఏదైనా కూడా తెలుగుదేశం జనసేన పార్టీలు కలిసి పనిచేసే అభ్యర్థులు గెలిపించే విధంగా యువతని మోటివేట్ చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్,జనసేన యువ నాయకులు బన్నీ, వర,కేశవా, హేమచంద్ర యాదవ్, ప్రశాంత్ గౌడ్,మౌనిష్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్ లు పై దాడులను ఖండించిన నెల్లూరు ఎ.పి.ఎం.పి.ఎ

# నెల్లూరు జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి సురేష్

## నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేసిన జర్నలిస్టులు

**చేజర్ల, మేజర్ న్యూస్** ఇటీవల రాప్తాడు సిద్ధం సభలో ఆంధ్రజ్యోతి జర్నలిస్టు శ్రీకృష్ణ పై దాడిని అలాగే ఈనాడు కార్యాలయాలపై దాడులు చేయడం చాలా దుర్మార్గమని ఆంధ్రప్రదేశ్ మీడియా ప్రొఫెషనల్ అసోసియేషన్ (ఎ.పి.ఎం.పి.ఎ) నెల్లూరు జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి సురేష్ ఆధ్వర్యంలో మండల కేంద్రం చేజర్ల లో గురువారం నిరసన తెలిపారు. మొదటిగా చేజర్ల బస్టాండ్ సెంటర్ లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం జర్నలిస్టులు అందరు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగినది. తర్వాత స్థానిక తహశీల్దారు కార్యాలయం మరియు మండల ఎస్సై కి దాడులకు సంబంధించి వినతి పత్రం ఇస్తూ ఉన్నత అధికారుల దృష్టికి తెలియ జేయాలని కోరడం జరిగినది. నెల్లూరు జిల్లా అధ్యక్షులు మన్నేపల్లి సురేష్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్ ఆంధ్రజ్యోతి రిపోర్టర్ శ్రీకృష్ణపై దాడి చేయడం చాలా దుర్మార్గమని దీనిని ఏపీఎంపీఏ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. అలాగే ఈనాడు కార్యాలయం పై దాడులు చేయడం ప్రజాస్వామ్యంలో సిగ్గుచేటు అన్నారు.దాడులు చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలని గురువారం చేజర్ల మండల కేంద్రంలో నిరసన వ్యక్తం చేయడం జరిగినది.రాష్ట్ర కమిటీ జర్నలిస్టుల సంక్షేమం కోసం ఏపీఎంపీఏ ఆవిర్భావం నుండి నిరంతర పోరాటం చేస్తుందని అదేవిధంగా ఈ జిల్లాలో కూడా




జర్నలిస్టుల పక్షాన నిరంతర పోరాటం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఎంపీఏ జిల్లా ఉపాధ్యక్షులు కామంచి హజరత్, మేకల ప్రభాకర్, కల్లూరు సుధాకర్ రెడ్డి చేజర్ల మండల సీనియర్ పాత్రికేయులు కూరపాటి వెంకటేశ్వర్లు, సుల్తాన్, బొగ్గల తిరుపతిరెడ్డి, సోమవరపు హజరత్తయ్య, బి నాగేంద్ర రెడ్డి, ఎస్కే నజీర్, రాజా, సుబ్బరామి రెడ్డి, సివిఆర్ రిపోర్టర్ కేశవ నెల్లూరు సీనియర్ పాత్రికేయులు మహమ్మద్ ఖాసిమ్, ఎపిఎంఎఫ్ జిల్లా కార్యదర్శి షుకూర్ తదితరలు జర్నలిస్టులపై దాడిని తీవ్రంగా ఖండిస్తూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బీమా, పెయ్యి, దూడల పెంపకంపై అవగాహన..

## వెటర్నరీ డాక్టర్ సురేష్ బాబు..



**సంగం. (మేజర్ న్యూస్,)** పశువుల బీమా, పెయ్యి దూడల పెంపకంపై వెటర్నరీ డాక్టర్ సురేష్ బాబు గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగాసంగం పశు వైద్య కేంద్రంలో వెటర్నరీ డాక్టర్ సురేష్ బాబు పశు విజ్ఞాన బడి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వెటర్నరీ ఏడి డాక్టర్ జయ చంద్ర పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు.పశువుల భీమా,పెయ్యి దూడల పెంపకం పై వారికి అవగాహన కల్పించారు.పశువులకు సీజన్లో వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమం లో సచివాలయం ఏ హెచ్ ఏ గణేష్,రైతులు పాల్గొన్నారు.

## రహదారిపై రోడ్డు ప్రమాదం..




**సంగం.(మేజర్ న్యూస్.)**సంగం బస్టాండ్ సెంటర్ సమీపంలో రహదారిపై రోడ్డు ప్రమాదం గురువారం చోటుచేసుకుంది. ముందు వెళ్తున్న బైక్ ను అకస్మాత్తుగా వెనకవైపు వస్తున్న ఆటో డీ కొట్టింది. ఈ ప్రమాదంలో బైక్ పై ఉన్న భార్యాభర్తలకు స్వల్ప గాయాలు అయ్యాయి. సమాచారం అందుకున్న ఎస్ఐ నాగార్జున రెడ్డి వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రులను ఆటోలో స్థానిక వైద్యశాలకు తరలించారు. వివరాలు సేకరించి దర్యాప్తు చేపట్టారు.

## కిలివేటి మస్తానమ్మ అంతిమయాత్రలో పాల్గొని పార్థివ దేహాన్ని మోసిన కామిరెడ్డి .అల్లూరు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తల్లి మస్తానమ్మ అంత్యక్రియల్లో పాల్గొన్న వైసీపీ నేతలు







**తిరుపతి జిల్లా తడ సూర్య మేజర్ న్యూస్.**సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య మాతృమూర్తి, కాదలూరు సర్పంచ్ కిలివేటి మస్తానమ్మ అంతిమయాత్రలో సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్యతో కలసి పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.నెల్లూరు జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి,సూళ్లూరుపేట ఎంపీపీ అల్లూరు అనిల్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టూరు కిషోర్ యాదవ్ తోపాటు పలువురు వైసీపీ నాయకులు మస్తానమ్మ అంతిమయాత్రలో పాల్గొని పార్థివ దేహాన్ని మోశారు. ఈ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా జిల్లా నియోజకవర్గ స్థాయి నాయకులు అధికారులు కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొన్నారు

## వేమిరెడ్డి వెంటే అంకినపల్లి



**వింజమూరు మేజర్ న్యూస్** వైఎస్ఆర్సిపి రాజ్యసభ సభ్యుడు నెల్లూరు జిల్లా వైసీపీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తన పదవులకు రాజీనామా చేసి దాంతో పాటుగా వైసిపి క్రియాశీలక సభ్యత్వానికి కూడా రాజీనామా చేసిన సంగతి విధితమే ఈ నేపథ్యంలో వైసీపీలో క్రియాశీలక పాత్ర వహిస్తున్న గుండేమడగల నివాసి వైసీపీ సీనియర్ నాయకులు మాజీ ఎఫ్సిఐ డైరెక్టర్ అంకినపల్లి ఓబులరెడ్డి తన సహచరులతో కూడి వేమిరెడ్డి ని కలిశారు మర్యాదపూర్వకంగా కలిసిన సందర్భంగా వేమిరెడ్డికి తమ సంఘీభావాన్ని ప్రకటించారు అంతేకాకుండా ఉదయగిరి నియోజకవర్గంలో తమకు అనుచర వర్గంగా ఉన్న వారందరితో కలిసి నీ వెంటే నడుస్తామని ఆయనకు తెలియజేసినట్లు అంకినపల్లి తెలిపారు వేమి రెడ్డి నాయకత్వంలో మేము నడిచేందుకు సిద్ధంగా ఉన్నామని అంకినపల్లి సందర్భంగా వేమిరెడ్డికి తెలిపినట్లు ఆయన తెలిపారు

# ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తల్లి మస్తానమ్మకు నివాళులర్పించిన వైసీపీ నేతలు





**తిరుపతి జిల్లా తడ సూర్య మేజర్ న్యూస్** సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య తల్లి కాజులూరు సర్పంచ్ కిలివేటి మస్తానమ్మకు పలువురు వైసీపీ నాయకులు నివాళులర్పించారు. మస్తానమ్మ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం రాత్రి కన్నుమూశారు.సమాచారం తెలుసుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కె నారాయణస్వామి . ఎమ్మెల్సీ వాగటి నారాయణరెడ్డి . శ్రీశ్రీశ్రీ చెంగాలమ్మ ఆలయ కమిటీ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి . సూళ్లూరుపేట మున్సిపల్ చైర్మన్ డబ్బల శ్రీమంత రెడ్డి తో పాటు పలువురు వైసిపి నాయకులు కాదులూరు చేరుకొని మస్తానమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కిలివేటి సంజీవయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి,సంతాపం తెలియజేశారు. భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.



# భూ సమస్యలను తక్షణం పరిష్కరించాలి

### - కలెక్టర్ హరి నారాయణన్



**నెల్లూరు, కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**వివిధ స్థాయిల్లో ఉన్న భూసమస్యలను పరిష్కరించుటకు సత్వరమే చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ యం హరి నారాయణన్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని జిల్లా కలెక్టర్ చాంబర్ లో ఆత్మకూరు నియోజకవర్గ రెవెన్యూ సమస్యలపై శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ ఆర్డీవో, తహసిల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించుచున్న జగనన్నకు చెబుదాం, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో వచ్చిన రెవిన్యూ పరమైన అర్జీలను పరిష్కరించుటకు అన్ని విధాలా కృషి చేయాలన్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు సంగంలో పోరంబోకు భూములను కన్వర్ట్ చేసి పట్టాలు పంపిణీ చేసినట్లు కలెక్టర్ చెప్పారు. గత సమావేశం నిర్ణయాలను ఏమేరకు అమలు చేశారో మండలాల వారీగా సమీక్షించారు. పురోగతిలో ఉన్న పలు భూ సమస్యలను నిర్దేశించిన వ్యవధిలోపు అన్ని సమస్యలను పరిష్కరించాలన్నారు. నోషనల్ ఖాతాలను ప్రారంభించుటకు ప్రతిపాదనలు తయారు చేయడం, ఖాతా తెరచుటకు సమస్యలున్న గ్రామాలను గుర్తించి పరిష్కరించాలన్నారు. సాదాబైనామ, ఇనామ్ భూములు, మొదలగు భూసంబంధ సమస్యలను పరిష్కరించుటకు రెవిన్యూ అధికారులు వ్యక్తిగత శ్రద్ధతో పనిచేయాలన్నారు. అదేవిధంగా సాగుబడిలో ఉన్న భూమికి అర్హతల మేరకు హక్కు కల్పించుటకు చర్యలు తీసుకోవాలన్నారు. భూ సంబంధ సమస్యలు పరిష్కరించే క్రమంలో క్షేత్ర స్థాయిలో పర్యటించాలన్నారు. ఆత్మకూరు శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ ఆత్మకూరు నియోజకవర్గంలోని మండలాలకు నూతనంగా నియమితులైన తాసిల్దార్లు కూడా వివిధ స్థాయిల్లో ఉన్న భూ సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి త్వరగా పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. గత తాసిల్దార్లు కొనసాగించిన ప్రక్రియను జాప్యం చేయకుండా ముందుకు తీసుకెళ్లి వేగంగా సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో ఆత్మకూరు ఆర్డీవో మధులత , జిల్లా ల్యాండ్ సర్వే అధికారి హనుమాన్ ప్రసాద్, వివిధ మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారుబి.

# దగ్గవోలు లో మాజీ మంత్రి నేదురు మల్లి రాజ్య లక్ష్మమ్మ ఆత్మీయ పలకరింపు



**దక్కిలి మేజర్ న్యూస్ :**దక్కిలి మండలం దగ్గవోలు గ్రామంలో గురువారం మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ వైఎస్ఆర్సిపి నాయకులను ఆత్మీయంగా పలకరించే కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు మస్తాన్ నాయుడు, మీరయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. మీరయ్య ,కృష్ణయ్య ల తండ్రి కోలా రామయ్య ఇటీవల అనారోగ్యానికి గురికావడంతో ఆయన ఆరోగ్య యోగక్షేమ సమాచారాలను అడిగి తెలుసుకున్నారు అనంతరం గ్రామంలోని మహిళలతో మమేకమై గ్రామంలోని పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ హయాంలో దూరదృష్టితో గ్రామంలో ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్ స్టేషన్ ఈ ప్రాంత రైతాంగానికి ఎంతో ఉపయోగపడుతుందని ఆమెకు తెలిపారు . గ్రామంలో తాగునీటి ఓవర్ హెడ్ ట్యాంక్ సిసి రోడ్లు వంటి అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించిన వైనం ను మాజీ మంత్రికి వివరించి కృతజ్ఞతలు తెలిపారు

**రామ్ కుమార్ రెడ్డికి అండగా నిలవాలి...**

తన భర్త నేదురుమల్లి జనార్దన్ రెడ్డి , తనకు అండగా ఉన్న దగ్గవోలు గ్రామస్తులు ఈ దఫా ఎన్నికల్లో నా కుమారుడు నేదురుమల్లి రాంకుమార్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు నేదురుమల్లి కుటుంబం దగ్గవోలు అభివృద్ధికి ఎప్పటికీ కట్టుబడి ఉంటుందని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో మండల జెసిఎస్ కన్వీనర్ చింతల శ్రీనివాసులు రెడ్డి, వైకాపా మండల పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డి,స్థానిక నాయకులు మస్తాన్ నాయుడు, మీరయ్య, కృష్ణయ్య ,రామస్వామి నాయుడు ,మాజీ సర్పంచ్ పాడి కృష్ణయ్య ,ఎంపిటిసి పరుశురామయ్య హరిబాబు ,దేవలపల్లి మాజీ సర్పంచ్ నారాయణరెడ్డి ,సొసైటీ అధ్యక్షులు పి దశరథరామిరెడ్డి , ఎన్. వేణు గోపాల్ నాయుడు ఘట్టమనేని శ్రీనివాసులు ,బండి రమేష్ రెడ్డి, మార్లగుంట మజ్జిగ శ్రీనివాసులు , శ్రీహరికోట కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు

### అధునాతన బస్టాండులో అరాకొరా వసతులు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలో అధునాతనంగా బస్టాండు నిర్మించినా ఈనాటికీ అరాకొరా వసతులతోనే కొనసాగుతుండగా ప్రయాణీకులు ఇబ్బందిపడుతున్నారు. ఈ బస్టాండును ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి తన సోదరుడు దివంగత మంత్రి మేకపాటి గౌతంరెడ్డి పేరుతో ఉన్న ఎంజిఆర్‌ఫౌండేషన్ ఆధ్వర్యంలో 4.5కోట్ల రూపాయలతో నిర్మించారు. కాగా అట్టహాసంగా దాదాపు ఏడాది క్రితం ఈ బస్టాండును ప్రారంభించారు. అయితే ప్లాట్‌ఫారాలు వెడల్పు లేనందున వర్షం సమయంలో ఝల్లులు తోపలికి పడుతుంటాయని చెబుతుంటారు. కాగా ఒక వైపు మాత్రమే ఫ్లాట్‌ఫారాలు నిర్మించడంతో బస్సులు ఎక్కువగా నిలిచే పరిస్థితి లేదు. ఇరువైపులా అధికంగా దుకాషగదులను నిర్మించారు. ఒకటి ,రెండు మాత్రమే ప్రారంభం కాగా మిగతా పౌకర్యలు ఉండే దుకాణాలు కానీ, టీ,టిఫిన్,భోజన వసతులు లేవు. ప్రయాణీకులు కూర్చునేందుకు కేవలం 32 కుర్జీలు మాత్రమే వేశారు. రెవిన్యూడివిజన్, నియోజకవర్గ, మండల కేంద్రమైన ఆత్మకూరులో నిత్యంత ప్రయాణీకులు అధికంగా ఉంటారు. వారంతా నిలబడి, నేలపై కూర్చొని బస్‌లకోసం వేచి ఉంటూ తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. అన్నింటికన్నా తాగునీటి సౌకర్యం కల్పించలేదు. ఇక మరుగుదొడ్ల వసతి అంటూ సమీపంలో ప్రవేటుగా నిర్మించివి ఉన్నాయి. మరి ఈవసతులు కల్పించాల్సిన బాధ్యత బస్టాండు నిర్మించినవారిదా, ఆర్టీసీ వారిదా, మున్సిపాలిటీ వారిదా అని పలువురు ప్రశ్నిస్తున్నరు. అసలు బస్టాండేలేకుండా రెండేళ్ళు ప్రయాణీకులను దుకాణాలపడిపంచన ఉంచారు. తీరా బస్టాండు నిర్మిస్తే కనీససౌకర్యాలు లేకుండా చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈసమస్యలను గుర్తించి పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని, ఎవరివారు తప్పించుకునే యత్నం చేయరాదని పలువురు ప్రయాణీకులు కోరుతున్నారు.

### అక్రమ మద్యం బెల్టు షాపులను

### అరికట్టమే తమ లక్ష్యం



**వాకాడు మేజర్ న్యూస్**

వాకాడుసర్కిల్ పరిధిలో అక్రమ మద్యం బెల్ట్ షాప్ లను అరికట్టడమే తమ లక్ష్యమని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపారు.గురువారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని కోట, వాకాడు, చిట్టమూరు మండలాల్లో మద్యం బెల్ట్ షాపులు అరికట్టడమే లక్ష్యం అన్నారు, ముఖ్యంగా ఎన్డిపిఎల్ ప్రత్యేక దృష్టి పెడతానన్నారు, అదేవిధంగా కోడిపందాలు, పేకాట స్థావరాలపై నిఘా ఉంచుతానన్నారు, ప్రభుత్వం నిబంధనలు ప్రకారము అక్రమంగా ఇసుక తీసుకెళ్లిన తమకు సమాచారం అందించాలని సర్కిల్ పరిధిలోని స్థానికులను సిఐ శ్రీనివాసులు కోరారు. ఆయన వెంట కానిస్టేబుల్స్ రవికుమార్, కుమార్, కృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

### విద్యార్థులకు పరీక్షల సామగ్రి పంపిణీ

**గూడూరు, మేజర్ న్యూస్**సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చిల్లకూరు మండలం పాలిచర్ల వారి పాలెం గ్రామం హై స్కూల్ నందు ప్రథమ స్వతంత్ర సమరయోధుడు, తెలుగుజాతి ముద్దుబిడ్డ ఉయ్యాలవాడ నరసింహారెడ్డి గారి 177 వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వకృత్వం పోటీలు, వ్యాసరచన పోటీలు జరిపి వారికి బహుమతులు అందజేయడం జరిగింది. పదవ తరగతి విద్యార్థులకు పరీక్షల దృష్టిలో పెట్టుకొని విద్యా సామాగ్రి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిల్లకూరు మండల శాఖ అధ్యక్షులు సనత్ కుమార్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, ప్రజేంద్రరెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, ధనంజయ రెడ్డి, సిద్ధారెడ్డి, హరినాథ్ రెడ్డి, సురేష్ రెడ్డి, బత్తుల వెంకట శేషారెడ్డి, ప్రహ్లాద్ రెడ్డి, మస్తాన్ రెడ్డి, మౌర్యా రెడ్డి, ప్రధానోపాధ్యాయులు సుధాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు పట్టణంలో రోడ్డు విస్తరణ గ్రహణం తొలిగించేనా

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు పట్టణంలోని ప్రధానరహదారి కొంతమేరకు విస్తరణ పనులు నిలిచిపోయి ఒకటి కాదు,రెండుకాదు తొమ్మిదేళ్ళవుతున్నా ఎవరూ పట్టించకోవడం లేదని, ఇంకా గ్రహణం వీడడం లేదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ విషయమై ఎన్నిదపాలుగా ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తెస్తున్నా ఎవరూ స్పందించడం లేదు. ప్రధానమైన పట్టణంలోని మెయిన్‌రోడ్డు విస్తరణ ఆగిపోగా ఇంతటి నిర్లక్ష్యమా అని కూడా పలువురు ప్రశ్నిస్తున్నారు. అప్పట్లో కొందరు రోడ్డుకిరువైపులా ఉన్న గదుల యజమానులు అభ్యంతరం పెట్టడం, కోర్డులో స్టేపొందడం తదితర కారణాలతో పట్టణంలోని సోమశిల రోడ్డు సెంటరు నుండి ఆర్టీసీ డిపోవరకు రహదారి విస్తరణ, డివైడర్లు, సెంట్రల్‌లైటింగ్ పనులు నిలిచిపోయాయి. అయితే కోర్డు పెండింగ్‌లు కూడా పరిష్కారం కాగా ప్రభుత్వం నిధులు విడుదల చేయనందున పనులు పున:ప్రారంభం కావడం లేదని తెలుస్తోంది. 2012లో ఆనం రామనారాయణరెడ్డి ఉమ్మడి రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రిగా ఉన్నసమయంలో ఆత్మకూరు నియోజకవర్గంలో అనేక అభివృద్ధి పనులకు పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేయించారు. అందులో భాగంగా నెల్లూరు-ముంబాయి రహదారిపై నెల్లూరుపాళెం నుండి పట్టణంలోని సోమశిల రోడ్డు వరకు ఆర్‌అండ్‌బి ఆధ్వర్యంలో, అక్కడనుండి పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయభవనం వరకు మున్సిపాలిటీ ఆధ్వర్యంలో నిధులు వెచ్చించి రోడ్డును విస్తరించి డివైడర్లు, సెంట్రల్‌లైటింగ్ ఏర్పాటు చేశారు. అయితే సోమశిల రోడ్డు సెంటర్ నుండి ఆర్టీసీ డిపోవరకు కొందరు దుకాణాదారులు, భవనాల యజమానులు రోడ్డు మధ్య నుండి 35అడుగులు రోడ్డు విస్తరిస్తే తమ స్థలాలు కోల్పోవాల్సి ఉంటుందని, భవనాలు కొంతమేరకు తొలగించాల్సి ఉంటుందని అభ్యంతరం తెలిపారు. అప్పట్లో రామనారాయణరెడ్డి అధికారులు, భవనాల యజమానులతో చర్చించి 30అడుగులుగా నిర్ణయించారు. అక్కడేమో సమ్మతి తెలిపిన కొందరు ఈనిర్ణయంపై కోర్టులో స్టేపొందారు. దాంతో అక్కడ రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోయాయి. 2013లో ఈపనులు జరుగగా ఆర్టీసీ డిపోనుండి సోమశిల రోడ్డు సెంటరు వరకు పనులు జరగకుండా నిలిచిపోయాయి. అయితే కోర్టులో పెండింగ్‌లు తొలిగిపోగా నష్టపరిహారం చెల్లింపు, రోడ్డు పనులుకు 3కోట్ల రూపాయలుండగా ఆరుకోట్ల రూపాయలు అవసరమని ఆర్‌అండ్‌బి అధికారులు ప్రభుత్వానికి లేఖ రాశారు. అక్కడ నుండి నిధులు మంజూరు కాలేదు. ఈలోగా రోడ్డు గుంటలమయమై జనాలు,వాహనకారులు నానా అవస్థలు పడసాగగా ఆర్‌అండ్‌బి అధికారులుతాత్కాలికంగా తారురోడ్డు వేశారు. డివైడర్లు, సెంట్రల్‌లైటింగ్‌కు మున్సిపాలిటీ నిధులు సిద్ధంగా ఉంచినా రోడ్డు విస్తరణ జరగనందున వారు ఆనిధులతో ఇతరత్రా పనులు చేపట్టారు. ఇక అప్పటినుండి ప్రభుత్వం నుండి నిధులు మంజూరుకాలేదు. రోడ్డు విస్తరణకు పట్టిన గ్రహణం వీడడం లేదు. పట్టణంలో పాతమాలు సెంటరునుండి సోమశిల రోడ్డువరకు, ఆర్టీసీ డిపోనుండి నెల్లూరుపాళెఉం వరకు రోడ్డు విస్తరించి డివైడర్లు నిర్మించి సెంట్రల్‌లైటింగి వేయగా ఆకర్షణీయంగా ఉండగా మధ్యలో మాత్రం రోడ్డు సింగిల్‌గా, సెంట్రల్‌లైటింగ్, డివైడర్లు లేకుండా ఉండగా ఈరోడ్డు జనాలకు, వాహనకారులకు అసౌకర్యంగా ఉంటోంది. మరి ఈరోడ్డుకు పట్టిన గ్రహణం వీడాలంటే మంత్రి మేకపాటి గౌతంరెడ్డి దృష్టి సారిస్తే ఆఘమేఘాలమీద కాగలదని సర్వత్రా అభిప్రాయపడినా ఫలించలేదు. గౌతంరెడ్డి మృతిచెందడంతో ఆయన రాజకీయవారసుడుగా విచ్చేసిన మేకపాటి విక్రమ్‌రెడ్డి అయినా స్పందిస్తారనుకుంటే అదీలేదు. ఇటీవల సిపిఎం నాయకులు ఈవిషయమై అధికారుల దృష్టికి కూడా తీసుకెళ్ళారు. మరి అధికారులు స్పందిస్తారా, ఎన్నికల హడావిడిలో మరిచిపోతారా అని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# ఆత్మకూరు మార్కెట్‌కమిటీకి గోడౌన్లకొరత



## -ప్రతిపాదనలు

## కాగితాలకే పరిమితం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులోని వ్యవసాయమార్కెట్‌కమిటీకి గోడన్లకొరత అనాదిగా తీవ్రంగా ఉండడంతో తగినంతగా ధాన్యం నిలువచేసే పరిస్థితి లేకుండా పోతోంది. ఈ కమిటికి గోడౌన్లు కావాలని గత పాలకవర్గ ప్రతినిధులు చేసిన ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. అప్పటి కేంద్ర,రాష్ట్ర మంత్రులు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదు. రైతుబంధు పథకం రైతులకు ఎంతో ప్రయోజనకరమని పదేపదే చెబుతుండే పాలకులు అందుకు తగినట్లుగా గోడౌన్లు సమకూర్చలేదు. గోడౌన్ల కొరత, వివిద ఆంక్షలు తదితర కారణాలతో గత కొన్నేళ్ళుగా రైతు బంధుపథకం ద్వారా ఆశించినమేరకు రైతులు ధాన్యం నిలువచేయలేకపోయారు. నాలుగైదేళ్ళుగా పరిశీలిస్తుంటే ఈ మార్కెట్‌కమిటీకి ప్రధానంగా గోడౌన్ల కోరతే రైతుబంధుపథకానికి బెడదగా ఉంది. రైతులు రైతుబంధుపథకం ద్వారా మార్కెట్‌కమిటీలో ధాన్యాన్ని నిలువ చేస్తే ఆధాన్యం విలువలో 75శాతం నిధులు రుణాలుగా మంజూరు చేస్తారు. ఈకమిటీలో 2కోట్ల రూపాయలు నిధులు రైతుబంధుపథకానికి ఉన్నా గోడౌన్లకొరత వలన 1కోటి రూపాయల ధాన్యం కూడా నిలువచేయలేకపోతున్నారు. ఆత్మకూరులో కమిటికి 3 గోడౌన్లు, అనంతసాగరంలో ఒక గోడౌన్ ఉన్నాయి. 2500మెట్రిక్‌టన్నుల ధాన్యం మాత్రమే నిల్వ చేసే సామర్థ్యం ఉంది. అనంతసాగరంలో గోడౌన్ శిధిలమవ్వగా ఆత్మకూరులో ఒక గోడౌన్ దెబ్బతినగా మిగతా ఒక గోడౌన్‌ను రైతుభరోసాకేంద్రానికి ఇవ్వగా మిగతా ఒక్క గోడౌన్‌లోనే ధాన్యం నిల్వచేయాల్సి ఉండగా 1000మెట్రిక్‌టన్నుల నిల్వ సామర్థ్యం మాత్రమే కాగా ఆమేరకే రైతుబంధుపథకం ద్వారా రైతులు ధాన్యం నిల్వచేసుకున్నారు. దాంతో ఇంకా గోడౌన్లు కావాలని ఐదేళ్ళ క్రితం అప్పటి కమిటీ చైర్మెన్ కుడుముల సుధాకర్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. గతంలో ఈనియోజకవర్గ తెలుగుదేశం ఇన్‌చార్జ్‌గా ఉన్న గూటూరు మురళీకన్నబాబు కూడా ఆత్మకూరు మార్కెట్‌కమిటీకి గోడౌన్లు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. 2000మెట్రిక్‌టన్నుల నిల్వసామర్థ్యం కలిగిన గోడౌన్ మంజూరుకు ప్రతిపాదించారు. కానీ గోడౌన్ల నిర్మాణాలకు నిధులు మంజూరుకాలేదు. సీజన్‌లో రైతులు పండించిన ధాన్యానికి గిట్టుబాటు ధరలు లేకుంటే రైతులు ధాన్యంను మార్కెట్‌కమిటీ గోడౌన్‌లలో నిల్వచేసుకోవడం, రైతుబంధుపథకం ద్వారా 75శాతం నిధులు రుణాలుగా వడ్డీలేనితరహాలో పొందడం జరుగుతుంటుంది. నిల్వ చేసే ధాన్యానికి భీమా సౌకర్యం కూడా ఉంటుంది. కానీ ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీకి గోదాముల కొరత వలన 2010సంవత్సరంలో 110మంది రైతులు 1.10కోట్ల రూపాయల విలువగల ధాన్యం మాత్రమే నిల్వ చేశారు. 2011లో 34మంది రైతులు రైతులు ధాన్యం నిలువచేయగా ఫీజింగ్ అంటూ రెండు నెలలనంతరం 29మందికి 16.44లక్షలు మాత్రమే చెల్లించారు. 2012లో 5మంది రైతులుమాత్రమే ధాన్యం నిలువచేశారు. అయితే 10మంది రైతులుంటేనే వారికి రుణసౌకర్యం అన్న ఆంక్షలతో వారికి రుణం లభించలేదు. గత ఏడాది సీజన్‌లో రైతుబంధు పథకానికి 2కోట్ల రూపాయలు నిధులున్నా గోడౌన్లకొరత కారణంగా 1కోటి రూపాయల విలువిగల ధాన్యం మాత్రమే నిల్వచేసుకున్నారు. గోడౌన్ల మంజూరుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిన అప్పటి పాలకులు రాష్ట్ర మంత్రులకు, జాతీయస్థాయిలో ప్రముఖుడుగా ఉన్న ముప్పవరపు వెంకయ్యనాయుడు ద్వారా శిపార్సులు కూడా చేయించారు. అయినా ఫలితం లేకపోయింది. రెండేళ్ళ క్రితం ఆత్మకూరు వ్యవసాయమార్కెట్‌కమిటీ చైర్‌పర్సన్‌గా వైసిపికి చెందిన అల్లారెడ్డి అనసూయమ్మ నియమితులై బాధ్యతలు స్వీకరించారు. అప్పట్లో ఈనియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి గౌతంరెడ్డి రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, వాణిజ్య, జౌళి,నైపుణ్యాభివృద్ధి శాఖల మంత్రిగా కీలకంగా ఉన్నారు. ఇప్పటికైనా అనసూయమ్మ ఆధ్వర్యంలో మంత్రి గౌతంరెడ్డి ఆత్మకూరు కమిటీకి గోడౌన్లు మంజూరు చేయించాలని భావిస్తుండగా గతఏడాది ఫిబ్రవరిలో మేకపాటి గౌతంరెడ్డి గుండెపోటుతో హఠాన్మరణం పొందారు. అనసూయమ్మ పదవీకాలం కూడా ముగిసింది. ఇక నూతనంగా ఎవరు చైర్‌పర్సన్‌గా వస్తారో, వారు ఏమాత్రం గోడౌన్ల మంజూరుకు యత్నిస్తారో చూడాల్సి ఉంది. కాగా గ్రామాల్లో ఆర్‌బికెలు ప్రారంభించినందున అక్కడే గోడౌన్లు నిర్మిస్తారని, ఇక ఆత్మకూరులో అదనపు గోడౌన్లకు నిధులు మంజూరుచేసే పరిస్థితి లేదని కొందరధికారులు అభిప్రాయపడుతున్నారు. కానీ ఆత్మకూరు పట్టణం పెద్దదికావడం, ఇక్కడ అధికంగా ధాన్యం పండిస్తుండడం, పరిసరగ్రామాలు అధికంగా ఉన్నందున గోడౌన్ల ఆవశ్యకత మాత్రం అధికంగానే ఉంటుంది.

## పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి.



**ఉదయగిరి మేజర్ న్యూస్.** వచ్చేనెల 3, 4, 5వ తేదీల్లో జరిగే పల్సపోలియో కార్యక్రమంలో భాగంగా సిబ్బం దికి కేటాయించిన లక్ష్యాలను నూరు శాతం అధిగమించి విజయవంతం చేయాలని మండల వైద్యాధికారులు శివకల్పన, వినీతలు పేర్కొన్నారు. గురువారం స్థానిక పాత సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు, ఎంఎల్ హెచ్ పీలు, పర్యవేక్షకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడ తూ కార్యక్రమ నిర్వహణకు నియమించిన సిబ్బంది సమన్వయంతో పని చేయాలన్నారు. మండలాన్ని ఐదు రూట గా విభజించి 52 పల్స్పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసి 206 మంది సిబ్బందిని నియమించామన్నారు. మండలం లో 0-5 ఏళ్లు నిండిన వారు 3,451 మంది ఉన్నారన్నారు. తల్లిదండ్రులు ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్వో శివకుమారి, హెచ్ఎ వెంకటసుబ్బయ్య, ఆరోగ్య పర్యవేక్షకుడు చెన్నయ్య.. సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### ఫేల్స్ పోలియోలక్ష్యాన్ని సాదించాలి.



**వరికుంటపాడు మేజర్ న్యూస్.** మండలంలో మార్చి 3,4,5 తేదిల్లో జరిగే పల్సపోలియో కార్యక్రమంలో భాగంగా నిర్దేశించిన లక్ష్యాన్ని సిబ్బంది బాధ్యతగా పనిచేసి నూరుశాతం సాధించాలని మండల వైద్యాధికారిణీ కరీష్మా పేర్కొన్నారు. ఆమె గురువారం స్థానిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య, ఆశ, అంగన్వాడీ కార్యకర్తలు. ఎంఎల్ హెచ్పీలు,ఆరోగ్య పర్యవేక్షకులకు ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈసంద ర్భంగా ఆమె మాట్లాడుతూకార్యక్రమ నిర్వహణకు నియమించిన సిబ్బంది సమన్వయంతో పనిచే యాలన్నారు.మండలంలో 2800మంది చిన్నారులకు పో లియోచుక్కలు వే యాలని లక్ష్య మన్నారు.నాలుగు రూట్లుగా విభజించి 38ప ల్ లియోకేంద్రాలు ఏర్పాటుచేసి 148మంది సిబ్బందిని నియమించామన్నారు. తల్లిదండ్రులు 0-నుండి 5ఏళు నిండిన ప్రతి చిన్నారికి మక్కలు వేయించాలన్నారు.ఈ కార్యక్రమంలో సిహచ్వి రాజశేఖరరాజు, పిహెచ్ఎన్ సుశీలమ్మ పాల్గొన్నారు.

### మోటార్లకు మీటర్లు.. రైతు మెడకు ఉరితాళ్లు...

**ఉదయగిరి మేజర్ న్యూస్.** వ్యవసాయ పంపుసెట్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తే రైతు మెడకు ఉరితాళ్లు బిగించడమేనని, వెంటనే ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని రైతు సంఘం నాయకులు కాకు వెం కటయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయరంగానికి సక్రమంగా విద్యుత్ సరఫరా ఇవ్వకపోవడంతో పంటలు ఎండుదశకు చేరుతున్నాయన్నారు. ఏడు గంటలు సరఫరాలోనూ అంతరాయాలు ఏర్పడ తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ల్యాండ్ టైట్లింగ్ యాక్టు వెంటనే ఉపసంహరించు కోవాలన్నారు. భూ సమస్యల విషయంలో రైతులు న్యాయస్థానాలను ఆశ్రయించకుండా రెవెన్యూ అధికారులే సవ మస్యలు పరిష్కరించేలా చట్టబద్ధత చేయడం దారుణమన్నారు. రాజకీయ నాయకులు, భూస్వాములు అధికారులను లోబర్చుకొని సన్న, చిన్నకారు రైతులను ఇబ్బందులకు గురి చేస్తారన్నారు. ఈ చట్టంతో రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదముందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఆమరణ నిరాహార దీక్షకు జనసేన సంఘీభావం.

**ముత్తుకూరు ,ఫిబ్రవరి 22 (మేజర్ న్యూస్)** ఆంధ్రప్రదేశ్ సముద్ర తీర ప్రాంత మత్స్యకార సంఘం చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష కార్యక్రమానికి సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సంఘీభావం తెలిపింది. అదాని కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ బాధ్యతలు చేపట్టిన తర్వాత నిర్వాసిత గ్రామాలకు నెరవేర్చవలసిన హామీలను విస్మరించిందని ఆరోపిస్తూ ఈ సంఘం ఆధ్వర్యంలో జరుగుతున్న ఆమరణ నిరాహార దీక్ష గురువారం నాటికి రెండో రోజు చేరుకుంది. ఆ సంఘం అధ్యక్షులు గోవిందు తో పాటు మరి కొంతమంది ఈ దీక్ష చేపట్టారు. నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి సురేష్ బాబు, మండల పార్టీ అధ్యక్షులు మనుబోలు గణపతి, వీర మహిళ వాణి భవాని, జన సైనికులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు బొబ్బేపల్లి మాట్లాడారు. కృష్ణపట్నం పోర్టు వెంటనే పది డిమాండ్లను పరిష్కారం చూపెట్టాలన్నారు. ఆమరణ నిరాహార దీక్ష తీవ్రంగా కాకముందే ప్రభుత్వ స్పందించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు తదితరులు పాల్గొన్నారు



## 26న ప్రధాని మోదీ అండర్ పాస్ బ్రిడ్జిలను వర్చువల్ ప్రారంభం " డి ఆర్ ఎం వెల్లడి "

**దొరవారిసత్రం (సూర్య )మేజర్ న్యూస్:-** భారత రైల్వే శాఖ ప్రతి రైల్వే గేటు స్థానంలో నిర్మించిన అండర్ పాస్ బ్రిడ్జిలను ఈ నెల 26న ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రారంభిస్తారని సదరన్ రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ విశ్వనాథ సింగ్ వెల్లడించారు. గురువారం ఆయన దొరవారి సత్రం మండల పరిధిలో అక్కర పాక, మినమలమూడి, నేతాజీ నగర్, దొరవారి సత్రం లలో పూర్తయిన నిర్మాణపు పనులను ఆయన తనిఖీ చేశారు. ప్రయాణికులకు ఆలస్యం కాకుండా, పలు ప్రమాదాల కట్టడికి అండర్ పాస్ బ్రిడ్జిలు ఉపయోగపడతాయని అన్నారు. రాబోవు రోజుల్లో హై స్పీడ్ రైళ్లు నడిపే నిమిత్తం భారత ప్రభుత్వం ఇలాంటి ముందస్తు జాగ్రత్తలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు గా ఈ అండర్ పాస్ నిర్మాణా లే అన్నారు. వీటి ద్వారా ప్రజల



ప్రయాణానికి అసౌకర్య సమస్యలు ఏవైనా ఉంటే మా దృష్టికి తీసుకురావాలని ఏ డి ఆర్ ఎం తేజ్ ప్రతాప్ సింగ్ సూచించారు. వీరి వెంట సూళ్లూరుపేట సబ్ డివిజన్ రైల్వే అధికారులుహాజరయ్యారు.

# ప్రజల్లో టిడిపికి మంచి ఆదరణ ఉంది.

### టిడిపి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.

**ముత్తుకూరు, ఫిబ్రవరి 22 (మేజర్ న్యూస్)** తెలుగుదేశం పార్టీకి ప్రజల్లో మంచి ఆదరణ ఉందని వచ్చే ఎన్నికల్లో విజయం సాధిస్తామని సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. గురువారం సాయంత్రం మండల కేంద్రంలో టిడిపి ఆధ్వర్యంలో బాబు షూరిటి భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని ఆయన చేపట్టారు. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ నేపద్యంలో ప్రభుత్వ వైపల్యాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ నీలం మల్లికార్జున యాదవ్, తెలుగు యువత అధ్యక్షులు ఈపూరు మునిరెడ్డి, మైనార్టీ నాయకులు షేక్ అలిముత్తు , షేక్ అబ్దుల్ షఫీ ఉల్లా , తిరుపతి పార్లమెంటు ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు పెడకాల కాంతారావు, పట్టణ కేంద్రం అధ్యక్షులు బొలిగర్ల శ్రీనివాస్ యాదవ్ , మత్స్యకార కమిటీ విభాగం అధ్యక్షులు అక్కయ్య గారి ఏడుకొండలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విజిలెన్స్ పేరిట అధికారుల పై చర్యలు సరికాదు.

**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్.** పంచాయతీ రాజ్ ఇంజనీర్లను రాష్ట్ర ప్రభుత్వం విజిలెన్స్ పేరిట చర్యలు చేపట్టడం సరి కాదు అని ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ డిప్లొమా ఇంజనీర్ల సంఘం గౌరవఅధ్యక్షులు షేక్ రియాజ్ అహ్మద్ పేర్కొన్నారు. గూడూరు పట్టణంలోని పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ల కార్యాలయంలో సిబ్బంది నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలియజేశారు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014 -19 సంవత్సరం మధ్యలో రాష్ట్రం మొత్తం పంచాయతీ రాజ్ ఇంజనీర్ల పర్యవేక్షణలో సిమెంట్ రోడ్లు వేశారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు విజిలెన్స్ పేరిట పంచాయతీ రాజ్ ఇంజనీర్ల ను వేధించడం సరికాదు అన్నారు. పనుల్లో అవకతవకలు జరిగి ఉంటే గుత్తేదారులు కు ప్రభుత్వం నుండీ రావాల్సిన బాకాయిలు ను చెల్లించవద్దని తెలిపారు . ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి విజిలెన్స్ దాడులను ఆపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్ల సంఘం ఉపాధ్యక్షులు వి.వి. దయాళ్, కోశాధికారి ముని కుమార్, డి. ఈ. ఈ లు రామచంద్రయ్య, రవీంద్ర కుమార్, కృష్ణ బాబూ, ఏ. ఈ. ఈ లు కవిత , వెంకటేశ్వర్లు, ఎ లియాజ్ అహ్మద్, తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నికలకు భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉంది.

## మండల కేంద్రంలో పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం.



**ముత్తుకూరు, ఫిబ్రవరి 22 (మేజర్ న్యూస్)** జరగనున్న శాసనసభ ఎన్నికలకు సంబంధించి భారతీయ జనతా పార్టీ సిద్ధంగా ఉందని ఆ పార్టీ నాయకులు ధీమా వ్యక్తం చేశారు. గురువారం సాయంత్రం ముత్తుకూరు మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం జరిగింది. ఆ పార్టీ జాతీయ నాయకులు సురేష్ రెడ్డి, రాష్ట్ర నాయకులు దయాకర్ రెడ్డి సంయుక్తంగా ప్రారంభించారు. జిల్లా నాయకులు వంశీధర్ రెడ్డి, రవీంద్ర రెడ్డి, కార్యకర్తలు హాజరు కావడం జరిగింది. మండల పార్టీ అధ్యక్షులు వేళ్ళపాళెం సంపత్ రెడ్డి , పార్టీ ఈపూరు శివయ్య సంయుక్తంగా కార్యక్రమాన్ని జరిపించారు. నాయకులకు మండల పార్టీ నాయకత్వం ఘనంగా స్వాగతం పలికింది. ఈ సందర్భంగా భాజపా నాయకులు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కోట్ల రూపాయల నిధులు ఖర్చు పెట్టిందని ఓటు అడిగే హక్కు భారతీయ జనతా పార్టీకే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామి దేవాలయానికి భూమి పూజ.



**గూడూరు రూరల్. మేజర్ న్యూస్.** గూడూరు పట్టణం లోని ఇందిరమ్మ కాలనీ లో అభయ ఆంజనేయ స్వామి గుడి నిర్మాణం లో భాగంగా వాటంబేడు బ్రదర్స్ ఆధ్వర్యంలో భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.. ఈ పూజ కార్యక్రమంలో వాటంబేడు .శివకుమార్,హరి కుమార్, గట్టుపల్లి.రత్నకుమార్, నాగేశ్వరరావు, శ్రీవర్ధన్ రెడ్డి, శంకర్ సుబ్బారావు, పెంచలయ్య, బాబు రావు, స్థానికులు,తదితరులు పాల్గొన్నారు.

# 18వ డివిజన్లో వైఎస్ఆర్సిపి నాయకులు ఇంటింటా ఎన్నికల ప్రచారం

## ధోని సెంటర్ నుండి ప్రారంభించిన వైస్సార్సీపీ శ్రేణులు



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్....** నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైస్సార్సీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దత్తుగా 18వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ లోని సర్వేపల్లి కాలవగట్టు సమీపంలోని ధోని సెంటర్ నుండి ఆ డివిజన్ ముఖ్య నాయకులు గురువారం ఇంటింటా ఎన్నికల ప్రచారాన్నిచేపట్టారు. రూరల్ నియోజకవర్గంలో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ఇన్చార్జ్ గా బాధ్యతలు తీసుకున్న 10 నెలల సమయంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి ఎటువంటి అవినీతి లేకుండా సమర్థవంతంగా అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వచ్చే ఎన్నికల్లో ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డిని నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేగా గెలిపించాలని 18వ కార్పొరేటర్ తోటకూర అశోక్ నాయుడు, పెనాక రామకృష్ణారెడ్డి, మారంరెడ్డి కుమార్ రెడ్డి, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి వేలూరు శివ సునీల్ రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ ధార వంశీ, డివిజన్ నాయకులు పఠాన్ బాబు, షేక్ షబ్బీర్, జల్లి అంకయ్య, షేక్ ఖాదర్ భాషా, షేక్ హమీద్, స్థానిక వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీనియర్ డివిజన్ మెడికల్ అధికారిగా డాక్టర్ సుందర్ కుమార్.



**గూడూరు రూరల్ .మేజర్ న్యూస్** గూడూరు రైల్వే హాస్పిటల్ నందు పనిచేస్తున్న డాక్టర్ ఎస్ సుందర్ కుమార్ కు సీనియర్ డివిజన్ మెడి కల్ ఆఫీసర్ గా పదోన్నతి పొందిన సందర్భంగా విజయవాడ రైల్వే డివిజన్ డి ఆర్ యు సి సి మెంబర్ రోటరియన్ డాక్టర్ శ్యామసుంద రరావు (మయూరి శ్యామ్ యాదవ్ )ఆయన్ని కలిసి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించి ప్రజల డాక్టరు గా గుర్తింపు పొందారు అన్నారు. ఆయనకు పదోన్నతి రావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆయన భవిష్యత్ లో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని కోరారు..

# వింజమూరు లోని జిబికేఆర్ ఎస్టి కాలనీ వాసులు ఆందోళన



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు లోని జిబికేఆర్ ఎస్టి కాలనీ వాసులు ఆందోళన చేపట్టారు. 1979 వ సంవత్సరంలో ఇందిరమ్మ ప్రభుత్వ హాయంలో తమకు ఇచ్చిన భూములను తాము సాగు చేసుకుంటున్నామని 2018 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వంలో డీకేటి పట్టాలు మంజూరయ్యాయని కానీ రాజకీయ ఒత్తులతో అప్పటి తహసిల్దార్ ఆ పట్టాలు తమకు ఇవ్వకుండా ఆపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టాల కోసం పలుమార్లు అధికారుల చుట్టూ తిరిగిన న్యాయం జరగలేదన్నారు. వైసిపి ప్రభుత్వంలో అయినా తమకు న్యాయం జరుగుతుందని జనవరిలో ఇదే విషయాన్ని స్పందన కార్యక్రమంలో కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. అయితే ఎప్పటి నుండో తాము సాగు చేసుకుంటున్న ఆ భూములను జగనన్న స్మార్ట్ సిటీ కింద తీసుకుంటున్నామని ప్రస్తుత తహసిల్దార్ ఎండ్రాస్ మెంట్ ఇచ్చారన్నారు. సాగులో ఉన్న తమ భూములను ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వబోమని తేల్చి చెప్పారు. ఈ సందర్భంగా వారు సీఎం జగన్మోహన్ రెడ్డి తమకు న్యాయం చేయాలని నినాదాలు చేశారు.

# ఎంపీ ఆదాలకోసం ప్రత్యేక పూజలు

## 17వ డివిజన్లో ఆదాలకు మద్దత్తుగా ఎన్నికల ప్రచారం



**నెల్లూరు రూరల్ మేజర్ న్యూస్...** నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి గెలుపును ఆకాంక్షిస్తూ రూరల్ నియోజకవర్గంలోని 17వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్ ఆకుతోటలోని శ్రీచెన్నకేశవస్వామి దేవస్థానంలో ఆ డివిజన్ ముఖ్యనాయకులు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దత్తుగా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఏపీ 17వ డివిజన్ కార్పొరేటర్ పేనేటి సుధాకర్, పార్టీ సీనియర్ నాయకులు పాముల రమణయ్యలతో కలసి ఏపీ స్టేట్ ఎం ఎస్ఎంఎంఈ డైరెక్టర్ పాశం శ్రీనివాస్ ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి ని వచ్చే ఎన్నికల్లో నెల్లూరు రూరల్ ఎమ్మెల్యేగా గెలిపించాలని ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కిలివేటి మస్తానమ్మ పార్థివ దేహానికి నివాళులర్పించిన నెలవల.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** సూళ్లూరుపేట నియోజకవర్గం శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య మాతృమూర్తి కిలివేటి మస్తానమ్మ పార్థివదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన మాజీ పార్లమెంట్ సభ్యులు సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం మరియు నాయుడుపేట మాజీ ఏఎంసీ చైర్మన్ ఛేటీ విజయభాస్కర్ రెడ్డి.

వీరి వెంట నివాళులు అర్పించిన వారిలో సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు ఉగ్గుమూడి భాస్కర్ రెడ్డి, సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, దండి మధు, వెంకటేశ్వర్ రెడ్డి, కాపులూరి చక్రపాణి, నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు బందిల సాయి ప్రసన్న, పాలేటి అంకయ్య తదితరులు ఉన్నారు.

## కృష్ణపట్నం కేంద్రంగా సేంద్రియ ఎరువులు అమ్మకాలు.

**ముత్తుకూరు ,ఫిబ్రవరి 22( మేజర్ న్యూస్)** అదానీ ఫౌండేషన్, అదానీ కృష్ణపట్నం పోర్టు ఆధ్వర్యంలో గురువారం అమ్మ రిసోర్స్ సెంటర్ నందు సేంద్రియ ఎరువులు పంపకాలు జరిగినాయి. విఘ్నేష్ స్వయం సహాయక సంఘ%శీ% లోని మహిళలకు సేంద్రియ ఎరువులు తయారిలో శిక్షణ పొందగా సేంద్రియ ఎరువులను వారే స్వయంగా తయారు చేసి విక్రయాలు చేయడం జరిగింది. విఘ్నేష్ గ్రూప్ మహిళలు అదానీ ఫౌండేషన్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదానీ ఫౌండేషన్ హెచ్ ఓ డి రంజన్ , రమేష్ బాబు , మురళి , అదానీ ఫౌండేషన్ అగ్రికల్చర్ ఆఫీసర్ షేక్ షాహుల్ హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్యకు మాతృవియోగం.

**నాయుడుపేట (మేజర్ న్యూస్):** సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య తల్లి, కాదులూరు సర్పంచ్ కిలివేటి మస్తానమ్మ బుధవారం రాత్రి కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె కాదులూరు లోని స్వగృహంలో తుది శ్వాస విడిచారు. సమాచారం తెలుసుకున్న పలువురు వైసిపి నేతలు,అధికారులు కాదులూరు చేరుకుని మస్తానమ్మ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, భగవంతుడు వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరారు.

# రూరల్ లో ఆదాల గెలుపు ఖాయం

### - ఇంటింటికి ప్రచారంలో మాజీ కార్పొరేటర్ జ్యోతి



**నెల్లూరు ,మేజర్ న్యూస్** వచ్చే ఎన్నికల్లో రూరల్ నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి విషయం ఖాయమని మాజీ కార్పొరేటర్, వైకాపా నేత రావులపల్లి వెంకట జ్యోతి పేర్కొన్నారు. గురువారం ఆమె 29వ డివిజన్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అనంతరం వెంకట జ్యోతి విలేకరుల తో మాట్లాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన లో ప్రజలకు ఎంతగానో మేలు జరిగిందని తెలిపారు. అన్ని వర్గాల అభివృద్ధి లక్ష్యంగా వైకాపా ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో ఆదాల ప్రభాకర్ రెడ్డి వందల కోట్ల అభివృద్ధి పనులు చేపట్టారని ఆమె వివరించారు. అందుకే ఆయనకు రూరల్ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ సత్తార్, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కావలి పోలీసులపై హైకోర్టును ఆశ్రయిస్తా.

### కాంగ్రెస్ పార్టీ కావలి నియోజకవర్గ ఇంచార్జ్, ప్రముఖ న్యాయవాది చింతాల వెంకట్రావు.




**కావలి మేజర్ న్యూస్:** కావలి పట్టణంలోరాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సచివాలయాల ముట్టడికి ఇచ్చిన పిలుపుకు కావలి ఒకటో పట్టణ పోలీసులు ఓవరాక్షన్ చేశారని అర్ధరాత్రి నా ఇంటికి వచ్చి నోటీసులు అందజేశారని ,ఆ నోటీసులలో సంబంధించిన అధికారి సంతకం ,స్టాంపు లేకుండా ఇచ్చారని 41 సంవత్సరాలుగా న్యాయవాది వృత్తిలో ఉన్న నాకు ఇలాంటి తప్పుడు తడకల నోటీసులు ఇవ్వటం చాలా విచారకరమని దీనిపై సంబంధించిన పోలీసు అధికారులపై హైకోర్టులో చట్టపరంగా చర్యలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నానని కావాలి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, సీనియర్ న్యాయవాది వెంకట్రావు తెలిపారు. గురువారం పట్టణంలో జర్నలిస్ట్ క్లబ్ నందు కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి ఆయన మీడియా సమావేశం ఏర్పాటు చేసారు.అనంతరం ఆయన మాట్లాడుతూ చట్ట వ్యతిరేకంగా వ్యతిరేకంగా పోలీసులు ఇచ్చిన నోటీసుల పై చర్యలు చేపడతానని తెలిపారు. పోలీసులు నోటీసు ఇచ్చిన సమయంలో తీసిన ఫోటో కూడా ఉందన్నారు. నోటీసు ఇచ్చేటప్పుడు సీనియర్ న్యాయవాది ,పై పెచ్చు క్రిమినల్ లాయర్ కు పోలీస్ అధికారి సంతకము, స్టాంపు లేకుండా తప్పుడు తడకల నోటీసు ఇవ్వడం దేనికి నిదర్శనం అన్నారు. అలానే కావలి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి ఎవరికీ నోటీసు ఇవ్వకుండా నాకే ఇవ్వటంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. అలానే ఈ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా సచివాలయాల ముట్టడి పిలుపునిచ్చిందని అయితే ఇందులో భాగంగా రాష్ట్ర పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి సచివాలయాల ముందు నిరసన తెలిపేందుకు వెళ్లబోతుండగా వేలాది మంది పోలీసులు విజయవాడలో ఆంధ్ర భవన్ ముందు అడ్డగించటం హేయమైన చర్య అన్నారు. జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలనకు ఈ సంఘటన నిదర్శనం అన్నారు. జగన్మోహన్ రెడ్డి మెగా డీఎస్సీ ఇస్తానని చెప్పి దగా డిఎస్సి ఇచ్చారని తెలిపారు. జగన్మోహన్ రెడ్డి పాదయాత్రలో ఇచ్చిన హామీలు మద్యపాన నిషేధం, మెగా డీఎస్సీ, సిపిఎస్ రద్దు ఏవి కూడా నెరవేర్చలేదన్నారు. ఈ ప్రభుత్వం దోచుకోవడం తప్ప ప్రజలను ఉద్ధరించింది ఏమీ లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి అభిమానులు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి లేళ్ల సురేష్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి అనుముల శెట్టి వాసు, నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు మానస, అల్లూరు మండలం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదూరు భాస్కరరావు, నాయకులు శ్రీనివాసులు, మధు, చార్లెస్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రామిరెడ్డి కోటరిలో కావ్య క్రిష్ణారెడ్డి పాగా.

### భారీగా చేరిన పాతూరు వైసీపీ నాయకులు,యువత పాతూరు కదిలి వచ్చిందన్న కావ్య క్రిష్ణారెడ్డి .



**కావలి మేజర్ న్యూస్:**కావలి పట్టణంలోని పాతూరుకు చెందిన యువత, వైసీపీ నాయకులు జనిగర్ల మనోహర్ ఆధ్వర్యంలో టీడీపీ నేత చిలకపాటి శ్రీనివాసులు సమక్షంలో వైసీపీ పార్టీని వీడి భారీగా తెలుగుదేశం పార్టీలో చేరారు.ఎమ్మెల్యే కోటరీకి బీటలు వారాయి పాతూరు ప్రాంతంలోని 5, 6, 7 వార్డులకు సంబంధించి న యువత కావ్య కృష్ణారెడ్డిని చూసి పాత ఊరు మొత్తం కదిలివచ్చింది, ఇక టీడీపీ విజయం ఖాయమని, ప్రతి ఒక్కరూ సైనికుడిగా పనిచేయాలని కోరారు.పార్టీలో చేరిన పాతూరు వాసులకు క్రిష్ణారెడ్డి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు.ఈ కురుక్షేత్ర సంగ్రామంలో ప్రతి ఒక్కరూ కృష్ణులై పాండవులను గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కావలి పట్టణ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, రాష్ట్ర లీగల్ సెల్ ఉపాధ్యక్షులు పొట్లూరు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

# వేమిరెడ్డితో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం మర్యాదపూర్వక భేటీ.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**రాజ్యసభ సభ్యులు ప్రముఖ పారిశ్రామిక వేత్త వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని నెల్లూరులోని ఆయన నివాసంలో గురువారం మాజీ ఎంపీ సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి నెలవల సుబ్రహ్మణ్యం,మాజీ ఏఎంసీ చైర్మన్ శిరసనంబేటి విజయభాస్కర్ రెడ్డి లు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు వేమిరెడ్డికి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వేమిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేయడంతో మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం వేమిరెడ్డిని కలిసి తెలుగుదేశం పార్టీలోకి ఆహ్వానించినట్లు తెలిసింది. వారి వెంట అరవ పిరమిడి మాజీ సర్పంచ్ సన్నారెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,ఐటీడీపీ గోపాల్ తదితరులు ఉన్నారు.

### రాప్తాడు ఆంధ్రజ్యోతి విలేఖరి పై దాడి చేసిన వైసీపీ మూకలను కఠినంగా శిక్షించాలి.

### ప్రజాస్వామ్యక హక్కుల పరిరక్షణ వేదిక.

### అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన.



**కావలి మేజన్ న్యూస్:** అనంతపురం జిల్లా రాప్తాడు లో ముఖ్యమంత్రి పాల్గొన్న సభలో ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ మురళీకృష్ణ పై వైసిపి మూకలు అత్యంత అమానుషంగా చేసిన దాడిని ప్రజాస్వామ్యకు హక్కుల పరిరక్షణ వేదిక ఖండించింది. దాడికి బాధ్యులైన వైసిపి మూకలను తక్షణమే అరెస్టు చేసి శిక్షించాలని కావలి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన.

ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కావలి ఇన్చార్జి చింతాల వెంకట్రావు మాట్లాడుతూ, విలేకరులపై దాడులు చేయడం ప్రజాస్వామ్య దేశంలో సరికాదని అన్నారు. తక్షణమే దాడికి పాల్పడ్డ వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో మరల ఇటువంటి సంఘటన జరక్కుండా చూడాలని అన్నారు. తెలుగుదేశం పట్టణ కార్యదర్శి జ్యోతి బాబురావు మాట్లాడుతూ... ఆంధ్రజ్యోతి విలేఖరి పై జరిగిన దాడి అమానుషమని అన్నారు. వైసిపి పార్టీ దోపిడి అవినీతిలపై ప్రశ్నించినా, రాసినా వారిని ఏమి చేయడానికైనా సిద్ధం అని ఈ సంఘటన నిరూపించిందని అన్నారు. తక్షణమే దాడికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకొని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని అన్నారు. పట్టణంలో న్యూ డెమొక్రసీ నేత కరవది భాస్కర్ మాట్లాడుతూ, విలేకరులపై దాడులు చేయడం, వేధించడం, తమకు అనుకూలంగా వార్తలు రాయమని బెదిరించడం, విలేకరులను వర్గాలుగా చేసి ఒకరిపై ఒకరు దాడులు చేసుకునే విధంగా, తమకు వ్యతిరేకమైన విలేకరులపై ఎస్సీ ఎస్టీ కేసులు నమోదు చేయించే విధంగా చేయడంలో కావలి ఎమ్మెల్యే ను మించిన వారు ఎవరూ లేరని, ఈ విషయాల్లో జగన్ కూడా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి కంటే వెనకబడి ఉన్నాడని అన్నారు. విలేకరులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని వంచన చేశారని, పట్టా లేవకుండా తాను చూపిన స్థలంలో ఇల్లు కట్టుకోమని వారిని ఆక్రమణదారులుగా సృష్టించేందుకు కావలి ఎమ్మెల్యే తెగబడ్డారని అన్నారు. విలేకరులకు రక్షణ కల్పించాలని పత్రిక స్వేచ్ఛకు విలువ నివ్వాలని అన్నారు.

సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య మాట్లాడుతూ, ప్రజాస్వామ్యానికి నాలుగు స్తంభమైన మీడియాను శాసించడం, విలేకరులపై దాడులు చేయడం, తమ దోపిడీకి అనుకూలంగా ఉండాలని కోరడం ప్రజాస్వామ్య వ్యవస్థకు సరికాదని అన్నారు. విలేకరులకు రక్షణ కల్పించాలని, పత్రిక స్వేచ్ఛకు ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలని అన్నారు. స్త్రీ విముక్తి సంఘటన నాయకురాలు ఎల్.శ్యామల మాట్లాడుతూ, విలేకరులపై దాడులు ప్రజాస్వామ్యంపై దాడి అని అన్నారు. విలేకరులు ప్రజల అభిప్రాయాలను తెలియజేసేవారని అటువంటి వారిపై దాడులు చేయడం ప్రభుత్వాలకు తగదని అన్నారు. జనసేన పట్టణ అధ్యక్షులుపొబ్బ సాయి మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వం కూలిపోవడానికి సిద్ధంగా ఉందని, అందుకే ప్రతిపక్షాల పైన విలేకరుల పైన దాడులకు తెగబడుతుందని అన్నారు. తామ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పత్రిక స్వేచ్ఛ అని గగ్గోలు పెట్టిన వాళ్లే నేడు విలేకరులపై దాడులు చేయడం సిగ్గుచేటని అన్నారు .

సిపిఐ నాయకులు బలిజేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, వైసీపీ ప్రభుత్వం చేస్తున్న దారుణాలు చూస్తుంటే భస్మాసుర హస్తం కథను గుర్తుకు తెస్తుందని అన్నారు. వైసిపి ప్రభుత్వం ప్రతిపక్షాల పైనా విలేకరుల పైనా దాడులకు పాల్పడుతుందని అన్నారు. ఈరోజు విజయవాడలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న తమ నేత రామకృష్ణను అరెస్టు చేయడం కాంగ్రెస్ పార్టీ షర్మిలను అరెస్టు చేయడం హక్కులను ఉల్లంఘించడం అన్నారు. ఈ కార్యక్రమంలో కే నాగరాజు, గడే నాగార్జున, తోట చరణ్, దమ్ము దుర్గా బాబు తదితరులు ఉన్నారు.